# రేషన్ కార్డు ద్వారా రైతులకు యూరియా బస్తాల పంపిణీ



యూరియా కోసం లైన్‌లో నిలబడ్డ రైతులు

**నిజాంపేట, సెప్టెంబర్ 16(ఆంధ్రప్రభ) :** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో మంగళవారం గ్రామానికి 540 యూరియా బస్తాల లారీ లోడ్ రావడంతో గ్రామస్తులకు రేషన్ కార్డు ద్వారా ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తాన్ని అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దయాక ర్ మాట్లాడుతూ యూరియా కొరతా నేపథ్యంలో గ్రామంలో రేషన్ కార్డు ద్వారా రైతులకు యూరియా బస్తాలను అందించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు యూరియా బస్తాలను తీసుకెళ్తున్నారని తెలిపారు. అలాగే గతంలో గ్రామానికి సొసైటీ సబ్ సెంటర్ ఉండేదని కొన్ని అనివార్య కారణాల వల్ల మూసివేయడం జరిగిందని మళ్లీ సబ్ సెంటర్‌ను పున:ప్రారంభించుకొని రైతులకు యూరియా అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, సొసైటీ సీఈఓ గోపాల్ రెడ్డి, సిద్ధ రాములు, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజేందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో జాతీయస్థాయి డెమెక్స్ హ్యాకథాన్

- జాతీయ స్థాయి సదస్సుకు హాజరైన పలు రాష్ట్రాల విద్యార్థులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో జాతీయస్థాయి 24 డెమెక్స్ 2.0 హ్యాకథాన్ సదస్సును మంగళవారం నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా టిసిఎస్ కన్సల్టెంట్ డెలివరీ లైఫ్ సైన్స్ హెడ్ దిబికర్ పాణిగ్రాహి తో పాటు ఇంటికై డిజిటల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ మహదేవన్ లు హాజరై హ్యాకథాన్‌లు సదస్సును ప్రారంభించారు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 132 మంది విద్యార్థుల బృందాలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న సాంకేతికపరిష్కారాలను రూపొందించాలని విద్యార్థులకు సూచించారు ఈ డెమోక్స్ 2.0 హ్యాకథాన్‌లో పాల్గొనే విద్యార్థులు స్మార్ట్ వ్యవసాయం ఆరోగ్య సంరక్షణ స్మార్ట్ విద్య సమస్యలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే.లక్ష్మీప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు అశోక్ రెడ్డి, ఐటి విభాగ అధిపతి దశరథ రామయ్య, సిఎస్‌బిఎస్ విభాగధిపతి హ్యాకథాన్, కన్వీనర్ డాక్టర్ భీమా, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న టీసీఎస్ కన్సల్టెంట్ డెలివరీ లైఫ్ సైన్స్ హెడ్ దిబికర్ పాణిగ్రాహి

# తై బజార్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- బీ.ఏపీ నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** నర్సాపూర్ మున్సిపాలిటీలో చిరు వ్యాపారస్తుల నుండి తై బజార్ నిర్వాహకులు అధిక డబ్బులు వసూలు చేస్తున్నారంటూ తై బజార్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డికి, బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ నీరుడు చంద్రయ్య గుండం శంకర్‌లు మాట్లాడుతూ.. తైబజార్ పేరట చిరు వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో అధిక డబ్బులు వసూలు చేస్తూ చిరు వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇట్టి తైబజార్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చిరు వ్యాపారస్తుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్‌రెడ్డి, సంగాసాని రాజు తదితరులు ఉన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

# నిజాంపేటలో ఊర పందుల స్వైర విహారం



**నిజాంపేట, సెప్టెంబర్ 16(ఆంధ్రప్రభ) :** మండలకేంద్రంలో ఊరపందులస్వైర విహారంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రభ దినపత్రికలో వచ్చిన కథనానికి మంగళవారం గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పందుల యజమానికి నోటీసులు అందించారు. రెండు రోజులలో పందులను తొలగించాలని లేనిపక్షంలో పందులు పట్టించే వారితో పట్టిస్తామని హెచ్చరించడంతో కాపరి రెండు, మూడు రోజులలో పందులను తొలగిస్తామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, కారోబార్ కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ కిట్లు అందజేత

**శివ్వంపేట, సెప్టెంబర్ 16(ఆంధ్రప్రభ) :** మండలంలోని దొంతి, చండి, శబాష్ పల్లి సత్యం విద్యా మందిర్ పాఠశాలల విద్యార్థులకు ప్రతి నిత్యం సాధన చేయడం కోసం శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా ఒక్కో పాఠశాలకు రెండు వాలీబాల్ కిట్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ.. చదువులతో పాటు క్రీడలలో నైపుణ్యం కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఇవే కాకుండా విద్యార్థుల క్రీడలకు అవసరమయ్యే ప్రతి సహకారాన్ని తప్పకుండ అంది స్తానని అన్నారు. వాలీబాల్ జిల్లా క్రీడాకారులు సంద్ర వినోద్ కుమార్, మాలోత్ శ్రీకాంత్ నాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న దృశ్యం

## ఆర్టీసీ వారి వినూత్న పథకం
# యాత్రా దానం

- ఆర్టీసీకి విరాళాలు అందించినట్లయితే సురక్షితమైన బస్సు సదుపాయం కల్పిస్తాం
- మెదక్ డిపో మేనేజర్ సురేఖ

**నిజాంపేట, సెప్టెంబర్ 16(ఆంధ్రప్రభ) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు యాత్రా దానం అనే వినూత్న పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా వివిధ సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, ఎన్ఆర్ఐ, ఎన్జీఓలు, యూత్ ఆర్గనైజేషన్స్ గ్రామపెద్దలు, పూర్వ విద్యార్థులు, స్పాన్సర్ షిప్ చేసే అనాథలకు వృద్ధాశ్రమాలకు ప్రభుత్వ పాఠశాలకు పేద విద్యార్థులకు అన్నదానం, వస్త్రదానం, విద్యాదానం చాటుతున్న ప్రతి ఒక్కరు అర్హులేఈ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు శుభకార్యాలు కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఆర్టీసీ సంస్థ యాత్రా దానం పథకం ద్వారా పుణ్యక్షేత్రాలు పర్యాటక ప్రాంతాలు విహార విజ్ఞాన యాత్రలు, ఇతర దర్శనీయ స్థలాన్ని చూపించే మంచి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని యాత్ర దానం చేయాల్సిన వారు మీరు ఇవ్వాల్సిన యాత్ర వివరాలు తెలియపరుస్తూ సంస్థకు విరాళాలు అందించినట్లయితే సురక్షితమైన ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని కల్పించడానికి నర్సాపూర్ డిపో సిబ్బంది అందుబాటులో ఉంటారని యాత్ర దానంచేయించుకోవాలనుకునేవారు మెదక్ డిపోలో 99599959226268, 7780775815, 8142252282, లేదా నర్సాపూర్ డిపోలో 9491634420, 9701724155, నెంబర్లను సంప్రదించాలని మెదక్ డిపో మేనేజర్ తెలిపారు.

## త్వరలో జనశక్తి మద్దూర్ సభ రాంవిల్లాస్
# బెస్ట్ కాంట్రాక్టు అవార్డులు..



బెస్ట్ కాంట్రాక్టు అవార్డు అందుకున్న రాములును శాలువాతో సన్మానిస్తున్న కార్మికులు

**రామచంద్రపురం, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తక్కువ వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నప్పటికిని, అందులో అత్యుత్తమ సేవలు చేసే కాంట్రాక్ట్ కార్మికులకు, అత్యుత్తమ సేవలు అందించే కాంట్రాక్టు లకు ప్రతిభ గల వారికి జనశక్తి మద్దూరు సభ రామ్ విలాస్ అవార్డులు అందజేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర జన శక్తి (రామ్ విలాస్)లేబర్ సెల్ జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ తెలిపారు. మంగళవారం భెల్ కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వేతనాలు ఇచ్చి మంచి సేవలు చేసిన ప్రవంతి కన్‌స్ట్రక్షన్స్ రాములును శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులను ప్రతిఒక్కరు ఆదరించి అభిమానించి తగిన వేతనాలు ఇస్తూ మతి సేవలు చేయాలని త్వరలో జనశక్తి మద్దూర్ సభ రామ్ విలాస్ ప్రతిభ అవార్డులను అందజేయనున్నట్లు తిరేందర్ తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-09-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942515591 | హందార క్రిష్ణ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942517213 | మాడపాటి రాజేష్ |
| 3 | జూబ్లీహిల్స్ | 103942517516 | ఆకుల కరుణాకర్ |
| 4 | జూబ్లీహిల్స్ | 103942517379 | గడ్డం హెచ్ రెడ్డి |
| 5 | జూబ్లీహిల్స్ | 103942517381 | లింగయ్యగారి డి రెడ్డి |
| 6 | జూబ్లీహిల్స్ | 103942517003 | పెంద్యాల జె రెడ్డి |
| 7 | జూబ్లీహిల్స్ | 103942517298 | బిరదర్ పూజ |
| 8 | జూబ్లీహిల్స్ | 103942517211 | కుంచాల గౌరీ |
| 9 | జూబ్లీహిల్స్ | 103942517324 | వజ్జ ఎ కుమార్ |
| 10 | జూబ్లీహిల్స్ | 103942517421 | వజ్జ ఎ కుమార్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్